

TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్




హైదరాబాద్ ఎడిటర్: వరుదు సుజాత సంపుటి:-1 సంచిక:-249 పేజీలు:-4 శనివారం 22-08-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన.. తెలంగాణలో 28 వరకు వానలు!

- బంగాళాఖాతంలో ఏర్పడిన మరో అల్పపీడనం
- తెలంగాణాలోని 16 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- ఏపీలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు
- కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వానలు



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావం కారణంగా తెలంగాణలో నేటి (ఆగస్టు 21) నుంచి ఈ నెల 28వ తేదీ వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు. - మిగతా 2 లో

## టెక్సాస్ స్కూళ్లలో H-1B ఉద్యోగులపై నిషేధం? గవర్నర్ సంచలన ప్రతిపాదన

- ★ టెక్సాస్ స్కూళ్లలో H-1B ఉద్యోగులను నిషేధించాలని గవర్నర్ ప్రతిపాదన
- ★ విదేశీ ప్రభావాన్ని అరికట్టడమే లక్ష్యమన్న గవర్నర్ గ్రెగ్ అబాట్
- ★ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 340 మంది H-1B టీచర్లు ఉన్నట్లు అంచనా
- ★ టీచర్ల కొరతతోనే వారిని నియమించుకుంటున్నామన్న స్కూళ్లు
- ★ చట్టంగా మారాలంటే 2027లో శాసనసభ ఆమోదం తప్పనిసరి



అమెరికాలోని టెక్సాస్‌లో H-1B వీసాదారులను లక్ష్యంగా చేసుకుని ఆ రాష్ట్ర గవర్నర్ గ్రెగ్ అబాట్ ఒక కీలక ప్రతిపాదన చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో (ఖ-12) ఎ-1బీ వీసాలపై పనిచేస్తున్న ఉద్యోగులను - మిగతా 2 లో

## చివరి నిమిషంలో రేవంత్ అమెరికా

# టూర్ రద్దు అసలేం జరిగింది?

- అమెరికా సమావేశాలకు కేంద్రం అనుమతి నిరాకరణ
- ఈ నెల 23న లండన్ నుంచి హైదరాబాద్ చేరుకోనున్న సీఎం
- వచ్చే నెలలో అమెరికా వెళ్లే యోచన
- అమెరికా భేటీలకు అధికారులను పంపే అవకాశం
- 'తెలంగాణ రైజింగ్' ఆగదని సీఎం స్పష్టీకరణ



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన చివరి నిమిషంలో రద్దయింది. అమెరికాలో నిర్వహించాల్సిన 'తెలంగాణ రైజింగ్' సమావేశాలకు కేంద్ర విదేశాంగ శాఖ అనుమతి ఇవ్వకపోవడంతో ఈ నిర్ణయం

## కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

కాంగ్రెస్ ఎమ్మెల్యేల డిమాండ్!



- కొండా సురేఖపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆగ్రహం
- 15 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీల భేటీ
- సుస్మిత వ్యాఖ్యలపై సమావేశంలో తీవ్ర చర్చ
- వ్యాఖ్యలను సురేఖ ఖండించకపోవడంపై అభ్యంతరం

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ వ్యవహారం రోజురోజుకూ - మిగతా 2 లో

## కొండా ఫ్యామిలీపై రేవంత్ రెడ్డి సీరియస్

చర్యలు తప్పవని హెచ్చరిక!



- క్రమశిక్షణ ఉల్లంఘనగా పరిగణించిన కాంగ్రెస్ అధిష్ఠానం
- కఠిన చర్యలు తప్పవని పార్టీ ముఖ్య నేతలకు స్పష్టం చేసిన సీఎం
- మంత్రి సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన పీసీసీ
- సీఎంపై విమర్శలు చేస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని గట్టి సంకేతాలు

మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి - మిగతా 2 లో

## పోలీస్ స్టేషన్ ముందు రాహుల్ గాంధీ ధర్నా



- పెల్లెట్ గన్ బాధితుడితో కలిసి ఎఫ్ఐఆర్ కోసం డిమాండ్
- పెల్లెట్ గన్ బాధితుడితో పోలీస్ స్టేషన్‌కు రాహుల్ గాంధీ
- ఎఫ్ఐఆర్ కోసం సీనియర్ పోలీస్ అధికారి కార్యాలయం ముందు ధర్నా
- జులై 20 నిరసనల్లో పెల్లెట్లు తగిలాయని యువకుడి ఆరోపణ
- పెల్లెట్ గన్స్ వాడలేదని ఢిల్లీ పోలీసుల వాదన

పెల్లెట్ గన్ గాయాల వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ - మిగతా 2 లో

# కీలక జలమార్గాలపై త్వరలో పూర్తి నియంత్రణ సాధిస్తాం

- ఇరాన్‌కు అణ్వాయుధం దక్కనివ్వబోమని స్పష్టీకరణ
- యుద్ధ ప్రభావంతో ఇంధన ధరలు పెరగవచ్చని అంగీకారం
- ఇరాన్ నౌకా, వైమానిక శక్తి బలహీనపడిందని వ్యాఖ్య



ఇరాన్ అణ్వాయుధం పశ్చిమాసియాకు ముప్పు అని హెచ్చరిక ఇరాన్‌కు చెందిన కీలక జలమార్గాలపై

## పాక్ తక్షణ ముప్పు చైనా భవిష్యత్ సవాలు



- చైనాను శత్రువుగా కాకుండా పోటీదారుగా చూడాలన్న నరవణె
- చైనాతో విభేదాల పరిష్కారానికి చర్చలే తొలి మార్గమని సూచన
- దౌత్యానికి బలమైన సైనిక శక్తి తోడుగా ఉండాలని వ్యాఖ్య
- పొరుగు దేశాల్లో అశాంతి భారత్‌కూ ముప్పేనని హెచ్చరిక
- శాంతి కోసం కూడా యుద్ధ సన్నద్ధత అవసరమని స్పష్టీకరణ

భారత్‌కు ప్రస్తుతం పాకిస్థాన్ నుంచి ఉగ్రవాద ముప్పు ఎక్కువగా - మిగతా 2 లో

## జగన్‌కు ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియదు



- ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి జగన్ అని విమర్శ
- గత ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదని ఆరోపణ
- జగన్‌కు వయోజన విద్య కింద చదువు చెప్పించాలని లోకేశ్‌కు విజ్ఞప్తి
- గొడ్డలి పార్టీ నాయకులకు నిరుద్యోగుల కన్నీళ్లు కనపడవని వ్యాఖ్య

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మాచర్ల ఎమ్మెల్యే - మిగతా 2 లో

## ప్రణయ్ తేజ్ ఘటన నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నాను



- విశాఖ చిన్నారి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై మంత్రి లోకేశ్ తీవ్ర ఆవేదన
- ఒక తండ్రిగా ఆ తల్లిదండ్రుల బాధను ఊహించలేకపోతున్నానని వ్యాఖ్య
- పాఠశాలల్లో శారీరక దండనలకు చోటులేదని స్పష్టీకరణ
- ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం

పాఠశాల విద్యార్థి ప్రణయ్ తేజ్ మృతి ఘటనపై ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి - మిగతా 2 లో

# అందరిపై వరలక్ష్మీ దేవి ఆశీస్సులు ఉండాలి

- వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు
- అందరిపై వరలక్ష్మీ దేవి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్ష
- పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్న సీఎం
- కుటుంబ సౌభాగ్యం కోసం శ్రమించే మహిళలకు ప్రత్యేక శుభాకాంక్షలు



వరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
శనివారం 22-08-2026

## జగన్‌కు ఏపీపీఎస్సీ, డీఎస్సీకి తేడా తెలియదు

మొదటి పేజీ తరువాయి – జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి మధ్య తేడా తెలియని ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ జగన్ రెడ్డి అని ఆయన ఎద్దేవా చేశారు. నెల రోజుల పాటు పరిశోధన చేసి, ఏపీపీఎస్సీ, డీఎస్సీ రెండూ ఒకటేనని కనుగొన్న గొప్ప మేధావి జగన్ అంటూ సెటైర్లు వేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ.. "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించే పరీక్షలపై జగన్‌కు కనీస అవగాహన లేదు. టీచర్ పోస్టులకు, గ్రూప్–1 పోస్టులకు తేడా తెలియని గొడ్డలి పార్టీ అధినేత ఆయన. గత ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా యువతను గంజాయికి బానిసలను చేశారు. నిరుద్యోగుల జీవితాలతో రాజకీయం చేయడం మాత్రం వారికి బాగా తెలుసు" అని ఆరోపించారు. "కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తే కోర్టు కేసులు వేయించడం, గతంలో ఉద్యోగం అడిగితే వాలంటీర్ పోస్టులు ఇవ్వడం గొడ్డలి పార్టీ నైజం. గొడ్డలి వేటు లెక్కలు తెలిసిన వారికి నిరుద్యోగి కన్నీటి విలువ ఏం తెలుస్తుంది?" అని ఆయన ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పెద్ద మనసు చేసుకుని, వయోజన విద్యా పథకం కింద జగన్‌కు చదువు చెప్పించాలని బ్రహ్మానంద రెడ్డి విజ్ఞప్తి చేశారు. లేదంటే.. టీచర్లను మద్యం షాపుల దగ్గర కాపలా పెట్టినట్లు, భవిష్యత్తులో మెకానిక్‌లను డాక్టర్లుగా, డాక్టర్లను తాపీ మేస్త్రీలుగా చెప్పే ప్రమాదం ఉందని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన.. తెలంగాణలో 28 వరకు వానలు!

మొదటి పేజీ తరువాయి – ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రధానంగా అదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఏలూరు, పోలవరం ప్రాంతాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. అలాగే కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, మిగిలిన కోస్తా జిల్లాల్లో చెదురుమదురు జల్లులు పడతాయని వివరించింది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

## చివరి నిమిషంలో రేవంత్ అమెరికా టూర్ రద్దు.. అసలేం జరిగింది?

మొదటి పేజీ తరువాయి – తీసుకున్నట్లు సమాచారం. దీంతో బ్రిటన్ పర్యటన ముగించుకొని సీఎం ఈ నెల 23న లండన్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. తెలంగాణకు భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి లండన్, అమెరికాలో 'తెలంగాణ రైజింగ్' పేరుతో సమావేశాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా అమెరికాలోని బోస్టన్, న్యూయార్క్‌లో సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి కార్యాలయం షెడ్యూల్ కూడా సిద్ధం చేసింది. అయితే చివరి నిమిషంలో కేంద్ర విదేశాంగ శాఖ నుంచి అనూహ్య పరిణామం ఎదురైంది. యూకేలో జరిగే సమావేశాలకు మాత్రమే అనుమతి లభించింది. అమెరికాలో నిర్వహించాల్సిన సమావేశాలకు గ్రీన్‌సిగ్నల్ రాలేదు. దీంతో సీఎం తన పర్యటనను కుదించుకుని హైదరాబాద్‌కు తిరిగి రావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే, కేంద్రం నిర్ణయం వెనక కారణం ఏంటనేది మాత్రం ఇంకా అధికారికంగా తెలయరాలేదు. ప్రస్తుతం రద్దయిన అమెరికా పర్యటనను వచ్చే నెలలో చేపట్టాలని సీఎం భావిస్తున్నట్లు సమాచారం. ఈసారి అమెరికాలో జరగాల్సిన భేటీలకు సీఎం స్వయంగా వెళ్లకుండా అధికారుల బృందాన్ని పంపే యోచన కూడా ఉన్నట్లు తెలుస్తోంది. తన అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరణపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధే తన తొలి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా 'తెలంగాణ రైజింగ్' ప్రయాణం ఆగదని ధీమా వ్యక్తం చేశారు.

## కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

మొదటి పేజీ తరువాయి – ముదురుతోంది. ఈ అంశంపై ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలకు చెందిన 15 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు సీఎల్పీ వేదికగా సమావేశమై చర్చించారు. అనంతరం కొండా సురేఖను రాష్ట్ర మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను టార్గెట్ చేస్తూ కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై సమావేశంలో తీవ్ర చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఆమె వ్యాఖ్యలపై పార్టీ అధిష్ఠానం ఇప్పటికే ఆగ్రహంతో ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యేలు కూడా సురేఖకు వ్యతిరేకంగా గళం విప్పారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యేలు మీడియా సమావేశంలో మాట్లాడారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలను కొండా సురేఖ ఇప్పటివరకు ఖండించకపోవడాన్ని ఎమ్మెల్యేలు తీవ్రంగా తప్పుబట్టారు. మంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలపై బాధ్యత వహించాల్సిందేనని అభిప్రాయపడ్డారు. సీఎంను వ్యతిరేకించే వారికి పార్టీలో ఉండే అర్హత లేదని స్పష్టం చేశారు. మీ భాష ఎప్పుడూ పార్టీకి నష్టం కలిగించేలా ఉందని కొండా ఫ్యామిలీని ఉద్దేశించి అన్నారు. సుస్మిత వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని సురేఖ చెప్పడంపైనా ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇచ్చిన వివరణ తమకు ఆమోదయోగ్యంగా లేదని తేల్చారు. సీఎం రేవంత్ ఎంతో కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అన్నారు. అలాంటి వ్యక్తిని విమర్శించినప్పుడు ఖండించడం కనీస బాధ్యత అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చాలనే ప్రతిపక్షాల కుట్రలకు బలం చేకూర్చుతున్నారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తులపై కఠిన చర్చలు తీసుకోవాలని అధిష్ఠానాన్ని కోరారు.

## ప్రణయ్ తేజ్ ఘటన నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నాను

మొదటి పేజీ తరువాయి – నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, క్రమశిక్షణ పేరుతో చిన్నారులపై హింసకు పాల్పడటాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. "ఒక తండ్రిగా, విశాఖ చిన్నారి ప్రణయ్ తేజ్‌కు జరిగిన ఘటన గురించి నేను ఇంకా తేరుకోలేకపోతున్నాను. అతని తల్లిదండ్రులు అనుభవిస్తున్న బాధను ఊహించుకోలేను. మన పాఠశాలల్లో శారీరక దండనలకు ఏమాత్రం చోటు లేదు. క్రమశిక్షణ పేరుతో ఏ బిడ్డపైనా హింస జరగకూడదు" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ దురదృష్టకర ఘటనపై ఇప్పటికే పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ తీవ్రమైన దుఃఖ సమయంలో ప్రణయ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇండియా టుడేలో ప్రచురితమైన కథనాన్ని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ లోకేశ్ ఈ విధంగా స్పందించారు. మంత్రి ఆదేశాలతో విద్యాశాఖ అధికారులు ఈ ఘటనపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

## పోలీస్ స్టేషన్ ముందు రాహుల్ గాంధీ ధర్నా



మొదటి పేజీ తరువాయి – కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవారం ఢిల్లీలో ఆందోళనకు దిగారు. జులై 20న జరిగిన జెన్–జీ విద్యార్థుల నిరసనల్లో పెల్లెట్ గన్ గాయాలయ్యాయని ఆరోపిస్తున్న సాహిల్ లోచాబ్‌ను వెంటబెట్టుకుని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అనంతరం సీనియర్ పోలీస్ అధికారి కార్యాలయం బయట బాధితుడితో కలిసి ధర్నాకు కూర్చున్నారు. జులై 20న పరీక్షల పేపర్ లీక్‌లకు నిరసనగా వందలాది మంది విద్యార్థులు పార్లమెంట్ వైపు మార్చ్ చేపట్టిన విషయం తెలిసిందే. ఆ సమయంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. 'ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్' (ఆర్ఏఎఫ్) సిబ్బంది పెల్లెట్ గన్స్ ఉపయోగించారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ ఘటనలో గాయపడినట్లు పలువురు నిరసనకారులు చెప్పడంతో పాటు వైద్య నివేదికలు కూడా ఉన్నాయని కాంగ్రెస్ పేర్కొంది. అయితే జులై 20న పెల్లెట్ గన్స్ ఉపయోగించలేదని ఢిల్లీ పోలీసులు పలుసార్లు తెలిపారు. ఈ అంశంపై సీఆర్పీఎఫ్ మాత్రం ఇప్పటివరకు స్పందించలేదు. మరోవైపు, గాయపడిన నిరసనకారుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలు పెల్లెట్ గన్స్ వాడలేదన్న వాదనపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని కాంగ్రెస్ పేర్కొంది.

# కొండా ఫ్యామిలీపై రేవంత్ రెడ్డి సీరియస్

మొదటి పేజీ తరువాయి – స్పందించారు. పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఏమాత్రం సహించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని ఢిల్లీ పర్యటన నుంచే ముఖ్య నేతలకు ఆయన గట్టి హెచ్చరికలు పంపినట్లు తెలిసింది. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం కూడా అత్యంత తీవ్రంగా పరిగణిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మూడు రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పరకాలలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తద్వారా రేవూరి అభ్యర్థిత్వాన్ని దాదాపు ఖరారు చేస్తూ స్పష్టమైన సంకేతాలిచ్చారు. అయితే, ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేసేలా.. ఆ మరుసటి రోజే మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ పరకాల నియోజకవర్గంలో సభ నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా, వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి తానే పోటీ చేస్తానని ప్రకటించుకోవడం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర ప్రకంపనలు సృష్టించింది. సీఎం పర్యటనకు స్థానిక మంత్రిగా ఉన్న కొండా సురేఖ గైర్హాజరు కావడం, ఆ వెంటనే ఆమె కుమార్తె ఈ వ్యాఖ్యలు చేయడం ఒక ప్రణాళిక ప్రకారమే జరిగిందని పార్టీ నాయకత్వం భావిస్తోంది. ఈ పరిణామాలపై బుధవారం ఢిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్.. అక్కడే కొందరు ముఖ్య నేతల వద్ద తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మరికొందరు సీనియర్ మంత్రులతో ఫోన్‌లో మాట్లాడి, ఈ వ్యవహారంపై సీరియస్‌గా ఉన్నట్లు చెప్పారని సమాచారం. సీఎం ఆదేశాల మేరకు పీసీసీ క్రమశిక్షణా కమిటీ వెంటనే రంగంలోకి దిగింది. మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కుమార్తె చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలని కోరింది. అయితే, "కుమార్తె చేసిన వ్యాఖ్యలకు నేనెలా బాధ్యురాలిని అవుతాను?" అని మంత్రి సురేఖ గురువారం సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఈ విషయంపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పందిస్తూ.. "సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఎవరికి వారు పోటీ చేస్తామని ప్రకటించుకోవడం సరికాదు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవు. మంత్రి సురేఖ వివరణను పరిశీలించాక తదుపరి చర్యలపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది" అని స్పష్టం చేశారు.

# టెక్సాస్ స్కూళ్లలో H-1B ఉద్యోగులపై నిషేధం? గవర్నర్ సంచలన ప్రతిపాదన

మొదటి పేజీ తరువాయి – పూర్తిగా నిషేధించాలని పిలుపునిచ్చారు. తరగతి గదుల నుంచి విదేశీ ప్రభావాన్ని తొలగించేందుకే ఈ చర్య అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఆస్టిన్‌లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన గ్రెగ్ అబాట్, ఈ కొత్త విధానాన్ని ప్రకటించారు. "టెక్సాస్ పబ్లిక్ స్కూళ్లలో **H-1B** వీసాలపై ఒక్క ఉద్యోగి కూడా ఉండకూడదు. ఇది ఇప్పటికే రాష్ట్ర ఏజెన్సీలు, యూనివర్సిటీలలో కొత్త **H-1B** పిటిషన్లను నిలిపివేస్తూ నేను జారీ చేసిన ఆదేశాలకు కొనసాగింపు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ నిషేధం ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు, వీసా పునరుద్ధరణ కోరుకునే వారికి, కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి కూడా వర్తిస్తుందని తెలిపారు. అంతేకాకుండా, విదేశీ సంస్థల నుంచి పాఠశాలలు నిధులు, ఆస్తులు స్వీకరించడం లేదా వారితో ఒప్పందాలు చేసుకోవడాన్ని కూడా నిషేధించాలని ప్రతిపాదించారు. "విదేశీ ప్రభావం ఏ రూపంలో ఉన్నా మన తరగతి గదుల్లో దానికి స్థానం లేదు" అని అబాట్ అన్నారు. గత జనవరి 2026లో, అమెరికన్ల ఉద్యోగాలకు నష్టం వాటిల్లుతోందన్న కారణంతో రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీలు, యూనివర్సిటీలలో కొత్త ఎ-1బీ పిటిషన్లను అబాట్ నిలిపివేశారు. అయితే ఆ ఆదేశాలు పాఠశాలలకు వర్తించలేదు. ఇప్పుడు పాఠశాలలకూ ఈ నిబంధనలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. "ఎ-1బీ వీసాలపై పరిమితులు విధించడంలో ఫెడరల్ ప్రభుత్వం విఫలమైంది. అందుకే టెక్సాస్ కఠినంగా వ్యవహరించాల్సి వస్తోంది. మన విద్యార్థులకు బోధించడానికి టెక్సాస్ వాసులను లేదా అమెరికన్లను మనం నియమించుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు. ఫెడరల్ డేటా ప్రకారం, టెక్సాస్‌లోని దాదాపు 50 స్కూల్ డిస్ట్రిక్ట్‌లలో సుమారు 340 మంది **H-1B** వీసాదారులు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వీరిలో అత్యధికంగా డల్లాస్ ఇండిపెండెంట్ స్కూల్ డిస్ట్రిక్ట్ (ఞాణ) లో 171 మంది ఉన్నారు. ముఖ్యంగా బైలింగ్యువల్ (ద్విభాషా) విద్య, స్పెషల్ ఎడ్యుకేషన్ వంటి విభాగాల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండటంతో విదేశీ నిపుణులను నియమించుకుంటున్నామని స్కూల్ డిస్ట్రిక్ట్‌లు చెబుతున్నాయి. గవర్నర్ ప్రతిపాదనపై స్పందించిన డల్లాస్ **ISD**, "ఈ ఉపాధ్యాయులను తొలగించాలనుకుంటే, ముందుగా స్థానికంగా ఆ ఖాళీలను భర్తీ చేసేందుకు తగినంత మంది ఉపాధ్యాయులను సిద్ధం చేయాలి" అని పేర్కొంది. ఈ ప్రతిపాదనలు చట్టరూపం దాల్చాలంటే 2027లో సమావేశమయ్యే టెక్సాస్ శాసనసభ ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ఒకవేళ ఇది అమలైతే, పబ్లిక్ స్కూళ్లలో **H-1B** ఉద్యోగులను నిషేధించిన తొలి అమెరికన్ రాష్ట్రంగా టెక్సాస్ నిలుస్తుంది. నవంబర్‌లో జరగనున్న ఎన్నికల్లో అబాట్ మరోసారి పోటీ చేస్తుండగా, ఆయన ప్రత్యర్థి గినా హినోజోసా ఈ ప్రతిపాదనను విమర్శించారు. విఫలమైన విద్యా విధానాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే అబాట్ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు.

# పాక్ తక్షణ ముప్పు.. చైనా భవిష్యత్ సవాలు

మొదటి పేజీ తరువాయి – ఉందని మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణె అన్నారు. అయితే రాబోయే రోజుల్లో భారత్‌కు చైనానే ప్రధాన పోటీదారుగా మారుతుందని చెప్పారు. రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం, సైనిక రంగాల్లో చైనాతో పోటీ పెరుగుతుందని అంచనా వేశారు. తన కొత్త పుస్తకం 'ది క్యూరియస్ అండ్ ది క్లాసిఫైడ్' ఆవిష్కరణ కార్యక్రమంలో గురువారం ఆయన మాట్లాడారు. పాకిస్థాన్, చైనాలతో భారత్ గతంలో యుద్ధాలు చేసిందని గుర్తు చేశారు. రెండు దేశాలతోనూ సరిహద్దు సమస్యలు ఇంకా ఉన్నాయని తెలిపారు. ఉగ్రవాదానికి పాకిస్థాన్ మద్దతు కొనసాగుతుండటంతో ప్రస్తుతం పశ్చిమ సరిహద్దుపైనే భారత్ ఎక్కువ దృష్టి పెట్టాల్సి వస్తోందన్నారు. అందుకే పాకిస్థాన్ తక్షణ భద్రతా సవాలుగా ఉందని చెప్పారు. అయితే దీర్ఘకాలంలో చైనాతో పోటీ మరింత పెరుగుతుందని నరవణె అన్నారు. చైనాను తాను 'శత్రువు'గా కాకుండా 'పోటీదారు'గా చూస్తున్నట్లు చెప్పారు. పోటీ ఉన్నచోట విభేదాలు రావడం సహజమేనన్నారు. చైనాతో ఉన్న సమస్యలను చర్చలు, సంభాషణల ద్వారానే పరిష్కరించేందుకు ప్రయత్నించాలని సూచించారు. బలప్రయోగం చివరి మార్గంగా ఉండాలని చెప్పారు. అదే సమయంలో దేశ భద్రత కోసం బలమైన సైనిక శక్తి అవసరమని స్పష్టం చేశారు. ఎలాంటి దుస్సాహసాన్నైనా అడ్డుకునే స్థాయిలో సైన్యం సిద్ధంగా ఉండాలని అన్నారు. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్, మయన్మార్ వంటి పొరుగు దేశాల్లో స్థిరత్వం ఉండేలా భారత్ సహకరించాలని నరవణె పేర్కొన్నారు. పొరుగు దేశంలో అశాంతి పెరిగితే శరణార్థులు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాలు, అక్రమ ఆయుధాల సమస్యలు భారత్‌పైనా ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. శాంతే భారత్ ప్రధాన లక్ష్యమని, అయితే దేశ ప్రయోజనాల రక్షణకు పూర్తి సైనిక సన్నద్ధత ఉండాలని నరవణె అన్నారు. "శాంతి కావాలంటే యుద్ధానికి సిద్ధంగా ఉండాలి" అంటూ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

# అందరిపై వరలక్ష్మీ దేవి ఆశీస్సులు ఉండాలి: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి – ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా తన సందేశాన్ని పంచుకున్నారు. "వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మీకు, మీ కుటుంబ సభ్యులకు నా శుభాకాంక్షలు" అని చంద్రబాబు పేర్కొన్నారు. సిరిసంపదలు, సౌభాగ్యానికి అధిదేవత అయిన వరలక్ష్మీ దేవి దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పాడిపంటలతో, సుఖసంతోషాలతో సుభిక్షంగా, సమృద్ధిగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. కుటుంబ సౌభాగ్యం కోసం శ్రమించే మహిళలందరికీ ఈ పవిత్ర పండుగ విశేషమైన శుభాలను, శాంతిని ప్రసాదించాలని ఆశిస్తున్నట్లు తన పోస్టులో పేర్కొన్నారు.

# కీలక జలమార్గాలపై త్వరలో పూర్తి నియంత్రణ సాధిస్తాం



మొదటి పేజీ తరువాయి – అమెరికా ఇప్పటికే గణనీయమైన నియంత్రణ సాధించిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. త్వరలో పూర్తి నియంత్రణ తమ చేతికి వస్తుందని అన్నారు. అదే సమయంలో ఇరాన్ అణ్వాయుధాన్ని తయారు చేయనివ్వబోమని మరోసారి స్పష్టం చేశారు. మాజీ వ్యక్తిగత న్యాయవాది మైఖేల్ కోహెన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏ జలమార్గాల గురించి మాట్లాడుతున్నారన్నది మాత్రం ఆయన స్పష్టంగా చెప్పలేదు. ఇరాన్‌పై సైనిక చర్యల కారణంగా అమెరికన్లకు పెట్రోల్, ఇంధన ధరలు కొంత పెరగవచ్చని కూడా అంగీకరించారు. అయినా ఇరాన్‌ను అణ్వాయుధం తయారు చేయకుండా అడ్డుకోవడం మరింత ముఖ్యమని చెప్పారు. ఇరాన్ నౌకాదళం, వైమానిక దళం తీవ్రంగా బలహీనపడ్డాయని ట్రంప్ పేర్కొన్నారు. అక్కడి కీలక నాయకులు కూడా లేకపోవడంతో చర్చల ద్వారా ఒప్పందం కుదుర్చుకోవడం కష్టంగా మారిందన్నారు. ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల తయారీ సామర్థ్యం భారీగా దెబ్బతిందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆ దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా తీవ్ర ఒత్తిడి ఉందన్నారు. ద్రవ్యోల్బణం పెరగడం, కరెన్సీ విలువ పడిపోవడం వంటి అంశాలను ప్రస్తావించారు. ఇరాన్ అణ్వాయుధం తయారుచేసే దశకు కేవలం రెండు వారాల దూరంలో ఉందని తమకు సమాచారం ఉందని ట్రంప్ చెప్పారు. అందుకే ఇరాన్ అణు కేంద్రాలపై బీ–2 బాంబర్లతో దాడి చేశామని తెలిపారు. ప్రతి బాంబు లక్ష్యాన్ని ఛేదించిందని పేర్కొన్నారు. ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉంటే ఇజ్రాయెల్‌తో పాటు పశ్చిమాసియా దేశాలకు భారీ ముప్పు ఉండేదని ట్రంప్ అన్నారు. ఇజ్రాయెల్ భద్రతలో తన పాత్ర కీలకమని కూడా వ్యాఖ్యానించారు.

# 9 నెలల తర్వాత పశ్చిమాసియాను వీడిన అమెరికా యుద్ధనౌక అబ్రహాం లింకన్



వాషింగ్టన్: అమెరికా యుద్ధ నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్(ఖూూ ాాఎత్థుష్టుఎ ాఱఅఏశీశ్రీఅ).. పశ్చిమాసియా సముద్ర జలాల నుంచి తిరుగు ప్రయాణం మొదలుపెట్టింది. ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో గడిచిన 9 నెలల నుంచి ఆ యుద్ధనౌక హోర్ముజ్ సమీపంలో ఉన్నది. అయితే ఇరాన్‌పై యుద్ధం చేసిన ఆ యుద్ధనౌక సైనికులు ప్రస్తుతం మానసికంగా, శారీరకంగా క్షీణించినట్లు తెలిసింది. ఆహార నిల్వలు కూడా తగ్గడంతో యుద్ధనౌక వెనుతిరుగుతున్నట్లు భావిస్తున్నారు. శాన్ డియాగోకు లింకన్ నౌక పయనమైనట్లు తెలుస్తోంది. దీని స్థానంలో యూఎస్ఎస్ జార్జ్ వాషింగ్టన్ యుద్ధనౌక అక్కడకు చేరుకున్నది. ఆ నౌక ఆపరేషనల్ డ్యూటీస్ నిర్వర్తించనున్నది. లింకన్ నౌకలో సుమారు 5వేల మంది సిబ్బంది పనిచేస్తారు. వాళ్లంతా ఇప్పుడు సేద తీరనున్నారు. 2025 నవంబర్ 21వ తేదీన అబ్రహం లింకన్ నౌక శాన్ డియాగో నుంచి బయలుదేరి పశ్చిమాసియా ప్రాంతానికి చేరుకున్నది. ఇరాన్‌తో జరిగిన వార్‌లో ఆ సిబ్బంది పాల్గొన్నది. అమెరికా మిలిటరీ ఆపరేషన్స్‌కు లింకన్ నౌక కీలకంగా వ్యవహరించింది. వేలాది సంఖ్యలో ఆ నౌక సిబ్బంది సోర్టీలు నిర్వహించింది. దీని వల్ల సిబ్బంది చాలా వరకు అలసిపోయారు. సుదీర్ఘకాలం యుద్ధ నౌకలో ఉండడం వల్ల సిబ్బంది నిర్వీర్యం అవుతున్నట్లు తెలిసింది. కొందరు సైనికులు మానసిక క్షోభను తట్టుకోలేకపోతున్నట్లు గుర్తించారు. సుమారు 200 రోజుల పాటు ఆ యుద్ధనౌక ఎటువంటి పోర్టుతో లింకు లేకుండానే తన విధులు కొనసాగించింది.

# నిబంధనలు బేఖాతరు చేసినస్కానింగ్

# సెంటర్ల పై రిజిస్టర్ల నిబంధనలు పాటించని ఆస్పత్రులపై కొరడా

### ఎట్టకేలకు స్పందించిన జిల్లా వైద్యశాఖ అధికారులు...

**ఆగస్టు 21 నిజం న్యూస్:** ఎంటీపీ రిజిస్టర్లో నమోదు చేయకుండానే మే 2025 నుంచి తనిఖీల రోజు వరకు ఏకంగా 51 ఆపరేషన్లు నిర్వహించినట్లు అధికారులు గుర్తించారు. నిజామాబాద్ క్రైం: ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ,వైద్య సేవలు అందిస్తున్న స్కానింగ్ సెంటర్లు, క్లినిక్లపై ఆస్పత్రులపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఎట్టకేలకు మేలుకొని కొరడా ఝుళిపించారు. నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డీఎంహెచ్వో డాక్టర్.రాజశ్రీ నేతృత్వంలోని బృందం నగరంలోని పలు వైద్య కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనలను గుర్తించింది. సంబంధిత యాజమాన్యాలకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన పీ.టీ.ఎస్. స్కానింగ్ సెంటర్లో గల లోపాలను గుట్టు రట్టు చేశారు. బోధన్ రోడ్డులోని పీటీఎస్ స్కానింగ్ సెంటర్ను తనిఖీ చేసిన అధికారులు ఓపీ రిజిస్టర్, ఫామ్-ఎఫ్ అసంపూర్తిగా ఉన్నట్లు గుర్తించారు. ఆస్పత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై డీఎంహెచ్వో ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నాన్మెడికల్ వ్యక్తుల ద్వారా రిఫరల్ ఫామ్లు జారీ చేయిస్తున్నట్లు




గుర్తించడంతోపాటు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనలు పాటించకపోవడాన్ని తీవ్రంగా పరిగణించారు. దీంతో కేంద్రానికి షోకాజ్ నోటీసు జారీ చేశారు.

**వైద్యుడి అల్లోపతి వైద్యం..**

అహ్మద్పూర్ కాలనీలోని ఓ క్లినిక్లో యునాని వైద్యుడు సేవలు అందించాల్సి ఉండగా,నిబంధనలకు విరుద్ధంగా అల్లోపతి వైద్యం అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై డీఎంహెచ్వో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పిల్లల వైద్య నిపుణులు, స్త్రీ వైద్య నిపుణుల సేవలు అందుబాటులో ఉన్నాయంటూ ఏర్పాటు చేసిన బోర్డు నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో వెంటనే తొలగింపజేశారు. అనంతరం సదరు క్లినిక్కు షోకాజ్ నోటీసులుజారీ చేశారు.

**ఆస్పత్రిలో 51 ఆపరేషన్లు..**

బోధన్ రోడ్డులోని హయత్ ఆస్పత్రి తనిఖీల్లో మరిన్ని ఉల్లంఘనలు వెలుగుచూశాయి. ఆస్పత్రిలో పార్కింగ్ ర్యాంప్ లేకపోవడాన్ని అధికారులు గుర్తించారు. వైద్యురాలు కావ్య ప్రత్యక్షంగా అందుబాటులో లేకపోయినా డిజిటల్ సైన్ వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ఓపీ రిజిస్టర్ను అర్హతలేని వ్యక్తులతో రాయిస్తున్నట్లు తేలింది. ముఖ్యంగా ఎంటీపీ రిజిస్టర్లో నమోదు చేయకుండానే మే 2025 నుంచి ఇప్పటి వరకు ఏకంగా 51 ఆపరేషన్లు నిర్వహించినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంపై డీఎంహెచ్వో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి ఆస్పత్రి యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా స్కానింగ్ సెంటర్ల ఉల్లంఘనలపై, కఠిన చర్యలు వైద్య రంగంలో నిబంధనల ఉల్లంఘనలను ఏమాత్రం ఉపేక్షించబోమని, అధికారులు స్పష్టం చేశారు. రిజిస్టర్ల నిర్వహణ నుంచి వైద్యుల అర్హతలు, రిఫరల్ విధానం, ఎం.టీ.పీ. రికార్డుల వరకు ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా వైద్యాధికారితో పాటు ఏ.వో. సుమంత్ కుమార్, సుప్రియ, రామకృష్ణ, కీర్తన, డీ.హెచ్.ఐ. వేణుగోపాల్, నాగరాజు,తదితరులు, పాల్గొన్నారు.

# ఈరోజు నెక్కొండ పట్టణ కేంద్రంలో దీ=హా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు



**ఆగస్టు 21 నిజం న్యూస్:** చేసిన విలేకరుల సమావేశం లో నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య గారు మరియు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మాధవ రెడ్డి గారు మీ జన్మదినం పురస్కరించుకొని అదే రోజు మా నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి గారి విగ్రహం ఎందుకు ధ్వంసం చేసారో చెప్ప గలరా కాంగ్రెస్ నాయకుల్లారా విగ్రహాన్ని కులగొట్టడానికి మా నాయకునికి ఏ సంబంధం లేదు అని గొప్పలు చెప్పుకుంటున్నారు కదా వెంటనే నర్సంపేట మున్సిపల్ కమిషనర్ ని సస్పెండ్ చేయాలి సస్పెండ్ చేయిస్తే దొంతి మాధవ రెడ్డి గారికి పాలతో అభిషేకం చేస్తాం లేదంటే విగ్రహం కూల్చడం మాదే తప్పయిందని ప్రజలందరికి క్షమాపణ చెప్పాలి శవరాజకీయాలు చేసేది కాంగ్రెస్ నాయాకులు తప్ప ఇంకా ఏ రాజకీయ నాయకులు చేయరు మా పార్టీ ఎప్పుడు ఎవరికీ ఏ పదవి ఇవ్వాలో మా పార్టీ కి తెలుసు మీ పార్టీ లో ఎం జరుగుతున్నాయో తెలుసుకోండి మీ మాధవ రెడ్డి గారి సిటు చినగకుండా చూసుకోండి కాంగ్రెస్ నర్సంపేట లో నాశనం అయిందని త్వరలో వేం నరేందర్ రెడ్డి ని నర్సంపేటకు పంపించాలని కాంగ్రెస్ హైకామాండ్ చర్చిస్తుంది తెలుసుకోండి పెద్ది అన్న ఆరోగ్య సమస్య ఎరపడినప్పుడు మాధవ రెడ్డి ఎక్కడ కనపడలేదు ఇది ప్రజలు గమనిస్తున్నారు వేం నరేందర్ రెడ్డి పెద్ది ఉద్యమ నాయకుడు అతనికి ఏమైనా జరిగితే తెలంగాణ మొత్తం లో వ్యతిరేకత వస్తదని గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేయడం జరిగింది దొంతి మాధవ రెడ్డి పరామర్శించడానికి హైదరాబాద్ హాస్పిటల్ వచ్చి ఎవరిని పరామర్శించారు ప్రజల వత్తిడి వల్ల కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి వల్ల పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఒత్తిడి వల్ల వచ్చి కూర్చొని పోయాడు ఎవరితో మాట్లాడలేదు పెద్ది సుదర్శన్ రెడ్డి మాధవ రెడ్డి గారికి బి ఫామ్ ఇప్పించడని విశ్వసం లేకుండా నియోజకవర్గం మొత్తం దుక్క సముద్రంలో మునిగి ఉండగా పుట్టినరోజు వేడుకలు ఎట్లా చేసుకుంటాడు ఇది ప్రజలకు చెప్పాలి పెద్ది అన్న అంతిమ యాత్ర లో వచ్చిన జానధారణ చూసి ప్రభుత్వం దిగి వచ్చి ప్రభుత్వ లాంచనలతో అంత్యక్రియలు జరిపియడం జరిగింది దీనికి దొంతి మాధవ రెడ్డి చేపించడని చెప్పడం సిగ్గు చేటు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు రోహిణి హాస్పిటల్లో జాయిన్ అయినప్పటి నుండి ఎతీం పార్టీ హైకామాండ్ 11 వ రోజు వరకు ప్రతిదీ క్షుణ్ణంగా పరిశీలించుకుంటూ బాధ్యాయుతంగా వ్యవహరించడం జరిగింది దీ=హా నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ది విగ్రహాన్ని తొలగిస్తే నీరసనలు ధర్నాలు చేస్తే కాంగ్రెస్ నాయకులు రౌడీ లుగా ప్రవర్తిస్తూ మీ అంతు చూస్తాం మిమ్మల్ని తరుమూతం అని భయభ్రాంతులకు గురించేస్తున్నారు,రాబోయే రోజుల్లో ప్రజలు సరిఅయిన బుద్ధి చెప్పుతారు ఇంత ధైర్యం ఉన్నా కాంగ్రెస్ నాయకులకు వందల మంది పోలీసులు ను ఎందుకు పహార పెట్టారో సమాధానము చెప్పాలి మాధవ రెడ్డి టీడీపీ లో ఉన్నప్పుడు రాజశేఖర్ రెడ్డి దగ్గరికి వెళ్లి బి ఫామ్ తెచ్చి ఇచ్చింది వాస్తవం కదా ఒక వేల ఇప్పివ్వలేదు అంటే మీ గాంధీ భవన్ కు గాని వరంగల్ లో ఉన్నా మీ కాంగ్రెస్ పార్టీ భవన్ కు గాని మేము వచ్చి నిరూపిస్తాము అని వారు మాట్లాడారు పై సమావేశంలో సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివ కుమార్,మండల నాయకులు బొల్లెబోయిన విరస్వామి,కారింగుల సురేష్ గౌడ్,మాజీ సర్పంచ్ లు మాదాసు అనంతలక్ష్మి రవి,మాజీ పట్టణ ఉప సర్పంచ్ దేవానబోయిన వీరభద్రం,వాగ్య నాయక్,మాజీ రామాలయం కమిటీ చైర్మన్ పొడిశెట్టి సత్యం,దాసరి శ్రీనివాస్,ఈదునూరి వెంకన్న,సర్పంచ్ లు గడ్డం రజిత సురేష్,విజయ వీరన్న,మాజీ సర్పంచ్ బాధవత్ స్వరూప రవి,నాయకులు మాతంగి రాజు,ఊళ్లేరావు ప్రభాకర్,చెరుకు వేంకటాద్రి,రేగుల అశోక్,తేజవత్ రవీందర్,కొంకాల సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఈ రోజు ఏర్గట్ల మండల కేంద్రంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ

**ఆగస్టు 21 నిజం న్యూస్:** ఆధ్వర్యంలో ముదిరాజ్ ల ఆరాధ్య నాయకుడు, బహుజన ముద్దు బిడ్డ, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న గారి జయంతి మరియు వర్ధంతి లను ప్రభుత్వ పరముగా అధికారకముగా నిర్వహించటానికి జీవో విడుదల చేస్తూ హైదరాబాద్ ట్యాంక్ బండ పైన పండుగ సాయన్న గారి విగ్రహం ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించటంతో ప్రభుత్వానికి ముదిరాజ్ కులస్తుల పక్షాన కృతజ్ఞతలు తెల్పుతూ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి, గ్రామ ముదిరాజ్ కుల పెద్ద మనుషులు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేసి టపాకాయలు పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు. పండుగ సాయన్న ముదిరాజ్ కులములో జన్మించి పండుగ సాయన్న భారత స్వతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర. పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవాడు. పండుగ సాయన్న 1860 నుండి 1900 వరకు జీవించి. 35-38 ఏళ్ల వయసులో చంపబడినాడు దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా, తెలంగాణ రాబిన్హుడ్ గా సుపరిచితుడు. ప్రజలను



దోసుకుంటున్న దొరల, దేశముక్ ల, అధికారుల, సంపన్నుల ఆస్తులను తీసుకొని, ఇవ్వకపోతే దోచుకుని పేదలకు పంచి రాబిన్హుడ్ లాగా పండుగ సాయన్న కేవలం ధనవంతులను కొట్టి పేదవాళ్లకు పెట్టే పని పెట్టుకోలేదు. పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి, తన సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని, ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడు. కానీ ఆధిపత్య శక్తులైన దేశముక్ లు, కరణంపటేళ్లు, భూస్వాములు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను చంపించారు. పండుగ సాయన్న కథను నేటికీ దర్శనం మొగులయ్య వంటి బిక్షుక గాయకులు 12 మెట్ల కిన్నెరపై వీరోచితంగా గానం చేస్తారు. పండుగ సాయన్న కు ఘనముగా నివార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. ఇన్ని సంవత్సరాలలో ఏ ప్రభుత్వం కూడా ముదిరాజ్ ముద్దు బిడ్డ అయిన పండుగ సాయన్న ను గుర్తించ లేదని ముదిరాజ్ కులస్తుల ఆత్మ విశ్వాసం పొందే విధముగా కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంతన్న ప్రభుత్వంకు ముదిరాజ్ కులస్తులు అండగా యుంటారని రెండ్ల రాజారెడ్డి అన్నారు. ఇట్టి కార్యక్రమములో ఏర్గట్ల గ్రామ ముదిరాజ్ కుల పెద్ద మనుషులు, కుల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ( 21-08-2026 )

# హైదరాబాద్‌లో ఈవీ జోరును మరింత పెంచిన ఆల్ట్రావైలెట్;మూడో ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం

### ఎక్స్-47, క్రాస్ఓవర్, ఎఫ్ 77, ఎలక్ట్రిక్ బైకులు అందుబాటులో .. టెస్ట్ రైడ్, విక్రయాలు.. సేవలకు వేదిక

**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 21:** హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో కొత్తగా ప్రారంభించిన యూవీ స్పేస్ స్టేషన్ ద్వారా ఎక్స్-47 క్రాస్ఓవర్ మరియు ఎఫ్77 ఎలక్ట్రిక్ బైకులు ఇప్పుడు అమ్మకానికి అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్‌లో మూడో యూవీ స్పేస్ స్టేషన్‌ను ప్రారంభించడం ద్వారా అల్ట్రావైలెట్ దేశవ్యాప్త విస్తరణను మరింత వేగవంతం చేసింది. దీంతో దేశవ్యాప్తంగా 35 నగరాల్లో కంపెనీ తన పట్టును మరింత బలోపేతం చేసుకుంది. వినియోగదారులకు చేరువ: వాహన ప్రియులకు అద్భుతమైన మరియు ప్రత్యక్ష బ్రాండ్ అనుభవాన్ని అందిస్తుంది. వ్యక్తీకరించిన టెస్ట్ రైడ్స్: వినియోగదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రత్యేక టెస్ట్ రైడ్ అవకాశాలను ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కల్పిస్తుంది. హైదరాబాద్, 21 ఆగస్టు 2026: జాతీయ విస్తరణ ప్రణాళికలో భాగంగా రిటైల్ మరియు సేవా నెట్‌వర్క్‌ను విస్తరించే దిశగా అల్ట్రావైలెట్ ఇవాళ హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో సరికొత్త 'యూవీ స్పేస్ స్టేషన్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఈవీల వినియోగాన్ని పెంచేందుకు ఇటీవల చేపట్టిన 'కిల్ ది పెట్రోల్ బిల్' కార్యక్రమం, భారతదేశంలో టైప్ 6 ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి బోల్ట్.ఎర్త్ (దీశీశ్రీ. ఝఖీతీస్త్ర)తో కుదుర్చుకున్న భాగస్వామ్య ప్రకటన మరియు 'బ్యాటరీ ఫ్లెక్స్' (దీఖ్ఝా) ప్రోగ్రామ్ వంటి వరుస కీలక మైలురాళ్ల తర్వాత ఈ కేంద్రం ప్రారంభమైంది. ఇది ఒక సమగ్రమైన ఎలక్ట్రిక్ మొబిలిటీ వ్యవస్థను రూపొందించడంపై అల్ట్రావైలెట్ దృష్టిని మరింత స్పష్టం చేస్తోంది. ఈ నూతన ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌తో కంపెనీ మహారాష్ట్ర అంతటా తన పెర్ఫార్మెన్స్ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్లను వినియోగదారులకు మరింత చేరువ చేయడంతో పాటు, దేశవ్యాప్తంగా తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుంటోంది. డీలర్ భాగస్వామి అయిన ఎం/ఎస్ ప్రోగ్రెస్సివ్ ఆటోక్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో(పీ/ఫ. ౖాతీశీస్త్రతీవంంఱవ ాాబ్‌శీషేఖ్ ౖాతీఱఞ్‌వ ాాఱఎఱ్‌వం) కలిసి ఏర్పాటు చేసిన ఈ కొత్త యూవీ స్పేస్ స్టేషన్, అల్ట్రావైలెట్ పెర్ఫార్మెన్స్




మోటార్‌సైకిళ్లయిన ఎక్స్-47 క్రాస్ఓవర్ మరియు ఎఫ్77లను పరిశీలించడానికి వినియోగదారులకు ఒక సమగ్రమైన అనుభవాన్ని అందిస్తుంది. ఈ యూవీ స్పేస్ స్టేషన్ టెస్ట్ రైడ్ అనుభవం, విక్రయాలు, మోటార్‌సైకిల్ ఉపకరణాలు మరియు సంబంధిత వస్తువులతో కూడిన ప్రత్యక్ష బ్రాండ్ అనుభవాన్ని అందించేలా రూపొందించబడింది. ఈ ఉత్పత్తులు 40.2 హెచ్‌పీ పవర్ మరియు 100 చీఎ టార్క్‌ను అందించే పవర్‌ట్రెయిన్‌తో ఎలక్ట్రిక్ పనితీరును సరికొత్తగా నిర్వచిస్తున్నాయి. కేవలం 2.8 సెకన్లలోనే గంటకు 0 నుంచి 60 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటాయి. 10.3 కిలోవాట్ అవర్ (ని౫ఔత్ర) బ్యాటరీతో కూడిన ఇవి, ఒక్కసారి ఛార్జ్ చేస్తే 323 కిలోమీటర్ల ఐడీసీ రేంజ్‌ను అందిస్తాయి. ఈ ప్రారంభోత్సవంపై అల్ట్రావైలెట్ సీఈవో మరియు కో-ఫౌండర్ నారాయణ్ సుబ్రమణ్యం మాట్లాడుతూ, "హైదరాబాద్ ఒక సజీవమైన ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థ మరియు ముందుచూపున్న ప్రతిభతో భారతదేశ టాప్ టెక్నాలజీ హబ్‌లలో ఒకటిగా నిలిచింది. ప్రగతిశీల ఆలోచనా విధానం అల్ట్రావైలెట్ ఆశయాలతో సహజంగానే సరిపోలుతుంది. నగరంలో మేం చూస్తున్న బలమైన అమ్మకాల జోరు మరియు పెరుగుతున్న రైడర్ల కమ్యూనిటీలో ఇది స్పష్టంగా కనిపిస్తోంది. మా ప్రస్తుత డీలర్ భాగస్వామి ఈ కొత్త ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌తో మరింత విస్తరించడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోంది. ఇది అల్ట్రావైలెట్ వృద్ధి ప్రయాణం మరియు ఉత్పత్తులపై వారికి ఉన్న నమ్మకానికి స్పష్టమైన నిదర్శనం. ఈ కేంద్రం ప్రారంభంతో అల్ట్రావైలెట్ హైదరాబాద్‌లోని వినియోగదారులకు మరింత చేరువైంది. ఇది వారికి మరింత సమర్థంగా సేవలు అందించడానికి తోడ్పడటమే కాకుండా, నగరవ్యాప్తంగా మరింత విస్తృతమైన, బలమైన మరియు ఉత్సాహవంతమైన రైడర్ల కమ్యూనిటీకి పునాది వేస్తుంది" అని పేర్కొన్నారు. కూకట్‌పల్లిలోని ఇవీ స్పేస్ స్టేషన్ చిరునామా: టిఎన్ఆర్ పటేల్ ప్లాజా, మూసాపేట్ రోడ్, ఎస్పీ నగర్, భరత్ నగర్, మూసాపేట్, హైదరాబాద్, తెలంగాణ 500018.

# నారాయణరెడ్డి కాలనీలో డ్రైనేజీ పనుల పరిశీలన



**నిజం న్యూస్ సంగారెడ్డి, ఆగస్టు 21:** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ సర్కిల్ బీరంగూడ డివిజన్ పరిధిలోని నారాయణరెడ్డి కాలనీలో డ్రైనేజీ పనులను అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి పరిశీలించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానికుల నుంచి తెలుసుకుని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన శశిధర్ రెడ్డిని కాలనీవాసులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. మరియు కాలనీ వసూలు కాలనీ ప్రెసిడెంట్, హేమంత్, శంకర్, దాసు, లింగం, ప్రసాద్, పవన్, మంజునాథ్, తద్ తరులు పలుగోనారు.

# 22(ఎ) నిషేధిత జాబితా నుంచి ఆల్విన్ కాలనీ మరియు ఆస్బెస్టాస్ కాలనీలకు మినహాయింపు

### కలెక్టర్, సబ్ రిజిస్ట్రార్‌లను కలిసిన ఆల్విన్ కాలనీ ఫేజ్-2 ప్రతినిధులు

### అసోసియేషన్ 'ఎన్‌వోసీ' ( ఎన్ ఓ సి) ఆధారంగానే రిజిస్ట్రేషన్లు చేయాలని విజ్ఞప్తి

### కబ్జాదారుల రిజిస్ట్రేషన్లను అడ్డుకుంటామని అధికారుల హామీ

**నిజం న్యూస్ కూకట్‌పల్లి ఆగస్టు 21:** కూకట్‌పల్లి పరిధిలోని ఆల్విన్ కాలనీ మరియు ఆస్బెస్టాస్ కాలనీలను రిజిస్ట్రేషన్ల నిషేధిత 22(ఎ) జాబితా నుంచి మినహాయిస్తున్నట్లు ప్రభుత్వ ఆదేశాలు వెలువడ్డాయని ఆల్విన్ కాలనీ ఫేజ్-2 సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ అంశంపై కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ మరియు సబ్ రిజిస్ట్రార్‌లను స్వయంగా కలిసి క్షేత్రస్థాయి పరిస్థితులు, గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవోల వివరాలను వివరించారు. దీంతో కాలనీల వాస్తవ నివాసితుల ఇళ్ల రిజిస్ట్రేషన్లకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని పేర్కొన్నారు.

**కబ్జాదారులకు చెక్ -- అసోసియేషన్ ఎన్‌వోసీ తప్పనిసరి:** ఇదే క్రమంలో సంబంధిత సర్వే నంబర్ 336 పరిధిలో అక్రమ ఆక్రమణలు, కబ్జాలకు పాల్పడే వ్యక్తులు దొడ్డిదారిన రిజిస్ట్రేషన్లు చేసుకోకుండా నిషేధాన్ని కచ్చితంగా కొనసాగించాలని ప్రతినిధులు సబ్ రిజిస్ట్రార్‌ను కోరారు. కాలనీలో రిజిస్ట్రేషన్ జరిగే ప్రతి సందర్భంలోనూ స్థానిక అసోసియేషన్ జారీ చేసే నిరభ్యంతర ధృవీకరణ పత్రం ( ఎన్ ఓ సి) పరిశీలించిన తర్వాతే ప్రక్రియ పూర్తి చేయాలి. నకిలీ పత్రాలతో ప్రభుత్వ లేదా ప్రైవేట్ స్థలాలను రిజిస్టర్ చేసుకునే యత్నాలను పూర్తిగా నిలువరించాలి. కాలనీ ప్రతినిధుల విజ్ఞప్తిపై సబ్ రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందిస్తూ అర్హులైన కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని, అదే సమయంలో నిబంధనలకు విరుద్ధంగా కబ్జాదారులు చేసే ఎలాంటి రిజిస్ట్రేషన్లను అనుమతించబోమని స్పష్టం చేశారు. స్థానికులు తప్పుడు ప్రచారాలు నమ్మి ఆందోళన చెందవద్దని అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణారావు, కట్టా శ్రీనివాసరావు, కొండారెడ్డి, స్వరాజ్యం మరియు డి. శ్రీనివాస్ సూచించారు.

# ఓటు హక్కును వినియూగించుకోవాలి : 93 బ్లాక్ అధ్యక్షుడు జయకుమార్ గుప్త




**నిజం న్యూస్ కొల్లూరు, ఆగస్టు 21:** కొల్లూరు ఫేస్..2, కేసీఆర్ నగర్ 93 బ్లాక్ లో ఆదివారం జరిగే సంక్షేమ సంఘం ఎన్నికల్లో బ్లాక్ కు చెందిన ఫ్లాట్ ఓనర్స్ తప్పక తమ ఓటు హక్కును వినియూగించుకోవాలి బ్లాక్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్త తెలిపారు. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఫ్లాట్ ఓనర్స్ కు జయ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆదివారం జరిగే ఎన్నికల్లో జయకుమార్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఉదయం ప్రత్యేక ఎన్నికల నిర్వహణ అధికారుల సమక్షంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు కొనసాగుతాయని అనంతరం కౌంటింగ్ చేసి విజేతలకు ప్రకటిస్తారన్నారు. లబ్ధిదారులు మాత్రమే ఓటు వేయాలని, ప్రతి ఒక్కరు వారి ఇంటి పట్టా, ఆధార్ కార్డ్ ను తీసుకొని సమయం లోపు వచ్చి ఓటు వేయాలని జయకుమార్ గుప్త తెలియజేసారు. అస్లం అంజుమ్ అలమర, నళిని బకెట్, పరం జ్యోతి కొబ్బరికాయ, మూహాద్ హామీని ఫ్రాక్ , వాణి సిలిండర్, షేక్ నూర్జహాన్ గ్లాస్, సుజాత కుండ, సునీత కుక్కర్, వి.సునీత ఉంగరం గుర్తులపై పోటీ చేస్తున్నారు. గుర్తును గుర్తుంచుకొని అభివృద్ధి చేసే ప్యానెల్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపియించాలని జయకుమార్ తెలిపారు.

# నిజాంపేట్లోని ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడండి..సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్



**నిజం న్యూస్ బాచుపల్లి, ఆగస్టు 21:** బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ సర్వే నెంబర్ 103లోని ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఐ ఆధ్వర్యంలో బాచుపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని అనేక చోట్ల ప్రభుత్వ భూమిని సర్వే నెంబర్లను తరుమారు చేసి కొంతమంది కబ్జాదారులు కబ్జా చేయడం సర్వసధారం అయింది. అని అన్నారు. అదే విధంగా నిజాంపేట్ సర్వే నెంబర్ 103ను కూడా తప్పుడు పత్రాలతో రిజిస్టేషన్ చేసుకొని ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేశారు అని అన్నారు. నిజాంపేట్ సర్వే నెంబర్ 102,103 మధ్యలో సర్వే నెంబర్ 104 లో కొంత బిట్టు ఎలా ఉంటది అని ప్రశ్నించారు. కనుక కబ్జా అయినా ప్రభుత్వ భూమిని వెంటనే కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ ఏఐటీయూసీ కార్యదర్శి ఆశి. యాదయ్య, కన్వీనర్ పొన్నకంటి దస్తగిరి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం కార్మికులతో ఉంటా ఏ కార్మికులకు అన్యాయం జరిగిన ఊరుకునే ప్రసక్తే లేదు!!..

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి




**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 21:** ఓ భవన నిర్మాణ కార్మికుడికి ప్రమాదశవత్తు కరెంటు తీగలపై పడి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కార్మికుడు బోరబండ నివాసి అతని పేరు ఇస్మాయిల్ గోకుల్ ప్లాట్స్ లో పనిచేస్తుండగా కరెంటు షాక్ తగిలి ప్రమాదానికి గురయ్యారు, ఈ విషయాన్ని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కి, ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తెలుసుకొని తోటి కార్మికులు రవి దగ్గరికి వెళ్లి ఇస్మాయిల్ అనే కార్మికునికి భవన నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగలడంతో అతను ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అని తెలుపడం జరిగింది... వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన అతను చికిత్స పొందుతున్న సికింద్రాబాద్ విజయ్ హాస్పిటల్ కి వెళ్లి ఇస్మాయిల్ నీ పరామర్శించి కుటుంబానికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది... వెంటనే ఈ ప్రమాదం ఎలా జరిగిందని అక్కడున్న భవన నిర్మాణ కాంట్రాక్టర్ ని అదే విధంగా భవన నిర్మాణ ఓనర్ ఇద్దరితో మాట్లాడి వివరాలను తెలుసుకొని ఇస్మాయిల్ అనే కార్మికునికి న్యాయం చేయాలని కార్మిక నాయకుడు రవి మాట్లాడడం జరిగింది.. కాంట్రాక్టర్ ఆస్పత్రిలో ఖర్చులు ఇప్పటివరకు రెండు లక్షల 50 వేలు రూపాయలు కాంటాక్ట్ పెట్టడం జరిగింది, అదేవిధంగా ఇంటి యజమాని 1,80,000 రూపాయలు కార్మిక కుటుంబానికి ఇప్పించడం జరిగింది... మొత్తం హాస్పిటల్ ఖర్చులతో కలిపి నాలుగు లక్షల 30000/-వేల రూపాయలు ఇప్పటివరకు ఇప్పించడం జరిగింది... కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ కార్మికుల పట్ల నేనెప్పుడూ వాళ్ళ వెన్నంటే ఉంటూ ఏ కార్మికుడికి అన్యాయం జరిగిన సహించేది లేదు న్యాయం చేసేదాకా ఊరుకునేది లేదని ప్రతి ఒక్క కార్మికునికి నేను అండగా ఉంటానని భరోసా ఒక బాధ్యత రహితంగా కార్మికులకు మీడియా మిత్రుల ద్వారా తెలపడం జరిగింది... కార్మికుడు ఇస్మాయిల్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ పాల్గొన్నారు....



# మహిళలకు స్ఫూర్తినిస్తుంది

'అమీర్‌లోగ్' చిత్రంలో తాను పోషించిన పాత్ర మహిళలకు స్ఫూర్తినిచ్చేలా ఉంటుందని చెప్పింది కథానాయిక వేదా జలంధర్. హైదరాబాద్ బస్తీ నేపథ్య కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రానికి రమణా రెడ్డి సోము దర్శకత్వం వహించారు. ఈ నెల 21న రానా 'స్పిరిట్' మీడియా ద్వారా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా బుధవారం చిత్ర కథానాయిక వేదా జలంధర్ పాత్రికేయులతో ముచ్చటించింది. ఈ సినిమాలో తాను పక్కింటి అమ్మాయి తరహా పాత్రలో కనిపిస్తానని, ముక్కుసూటిగా మాట్లాడటం తన నైజమని చెప్పింది. 'ఈ సినిమా రిలీజైన తర్వాత ప్రతీ ఒక్కరూ నా పాత్ర గురించి మాట్లాడుకుంటారు. హైదరాబాద్ నేటివిటీని ప్రతిబింబించే అద్భుతమైన కథ ఇది. ప్రతీ పాత్రతో ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఆరేళ్లయింది. 'అమీర్‌లోగ్' తప్పకుండా నా కెరీర్‌కు బ్రేక్‌నిస్తుందనే నమ్మకం ఉంది' అని వేదా జలంధర్ తెలిపింది

# మోడ్రన్ మిస్సమ్మ కథ



హర్ష నర్రా, తన్మయి, ఖుషి, సిజా విజన్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'మోడ్రన్ మిస్సమ్మ'. ఎం.రాజు దర్శకుడు. లాస్య అండ్ మిథున క్రియేషన్స్ తెరకెక్కిస్తున్నాయి. బుధవారం ఈ సినిమాలోని 'బెటర్ టీ ఏ మిస్సమ్మ' అనే తొలిపాటను విడుదల చేశారు. గోపీ సుందర్ స్వరపరచిన ఈ పాటను కిట్టు విస్సాప్రగడ రచించారు. 'కథపై నమ్మకంతో ఈ సినిమాకు 'మోడ్రన్ మిస్సమ్మ' అనే టైటిల్ పెట్టాం. పెళ్లి నేపథ్యంలో అద్భుతంగా ఆసక్తికరంగా సాగే చిత్రమిది. వినోదానికి పెద్దపీట వేశాం' అని దర్శకుడు తెలిపారు. నేటి ట్రెండ్‌కు తగిన సినిమా ఇదని నిర్మాత చిరంజీవి వమిడి పేర్కొన్నారు.




# అక్కినేని త్రయం అదరగొట్టే లుక్స్..

## 'వెరైటీ ఇండియా' మ్యాగజైన్ కవర్‌పై నాగ్, చైతూ, అఖిల్!

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 90 ఏళ్ల ఘనమైన కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తున్న అక్కినేని త్రయం (అక్కినేని నాగార్జున, నాగ చైతన్య, అఖిల్) తాజాగా సరికొత్త స్టైలిష్ లుక్స్‌తో అదరగొట్టారు. ప్రముఖ అంతర్జాతీయ వినోద మీడియా సంస్థ 'వెరైటీ ఇండియా' రెండో ఎడిషన్ కవర్ పేజీపై ఈ ముగ్గురు హీరోలు మెరిశారు. అతి త్వరలో రాబోయే ఈ ప్రత్యేక సంచిక కోసం అక్కినేని హీరోలు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో వారు సినిమా రంగంలో తమ కుటుంబం సాధించిన అరుదైన విజయాలు, తొమ్మిది దశాబ్దాల సినీ ప్రయాణం, నాటి అనుభవాలు మరియు నేటి తరానికి సంబంధించిన ఆసక్తికరమైన విశేషాలను పంచుకున్నారు. అత్యంత ఆకర్షణీయమైన దుస్తుల్లో, స్టైలిష్ అప్పియరెన్స్‌తో ఉన్న ఈ అక్కినేని హీరోల ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# వెంకటేశ్-కళ్యాణ్‌రామ్ మూవీకి క్రేజీ టైటిల్.. 'జనవరి 12 విడుదల'

అనిల్ రావిపూడి ప్రమోషన్స్ అంటే మామూలుగా ఉండవు..తన సినిమాల ప్రచారంలోనూ కొత్తదనం చూపించే ఆయన.. తాజాగా మరోసారి తనదైన స్టైల్‌లో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. వెంకటేశ్, నందమూరి కళ్యాణ్‌రామ్ కీలక పాత్రల్లో తెరకెక్కుతున్న సినిమాకు టైటిల్ ప్రకటించే విషయంలోనూ ఓ ఫన్నీ ఐడియాను తీసుకొచ్చారు. టైటిల్‌తో పాటు సినిమా విడుదల తేదీని కూడా ఒకేసారి రివీల్ చేసి ఆసక్తి పెంచారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్, కళ్యాణ్‌రామ్ హీరోలుగా ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. కీర్తి సురేశ్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమాలో వెంకటేశ్, కళ్యాణ్‌రామ్ బావా బామ్మర్ది పాత్రల్లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా చిత్రబృందం సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించింది. 'జనవరి 12 విడుదల' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేసింది. అంతేకాదు.. 'బావ బామ్మర్ది సౌజన్యంతో' అనే క్యాప్షన్‌ను కూడా జత చేసింది. టైటిల్ వినగానే ఇది సినిమా విడుదల తేదీ అనుకుంటాం.. అదే సినిమా పేరుగా ఉండటం విశేషం. టైటిల్ ప్రకటన కోసం రూపొందించిన వీడియోలో వెంకటేశ్, కళ్యాణ్‌రామ్, కీర్తి సురేశ్, కృతి శెట్టి.. అనిల్ రావిపూడిని సినిమా పేరేంటని అడుగుతారు. అందుకు ఆయన పదే పదే 'జనవరి 12 విడుదల' అని చెబుతుంటారు. తొలుత అది రిలీజ్ డేట్ అని భావించిన హీరోలు.. చివర్లో అదే సినిమా టైటిల్ అని తెలుసుకుని సరదాగా స్పందిస్తారు. టైటిల్ రివీల్ వీడియోలో దర్శకుడు అనిల్ రావిపూడి ప్రముఖ దర్శకుడు ఈవీవీ సత్యనారాయణకు ప్రత్యేకంగా నివాళి అర్పించారు. ఈవీవీ తెరకెక్కించిన 'అప్పుల అప్పారావు'లోని కామెడీ సీక్వెన్స్‌ను గుర్తు చేసేలా వీడియోను రూపొందించారు. ఇలా తన కామెడీ మార్క్‌తో పాటు పాత తరం హాస్యాన్ని కలిపి టైటిల్ అనౌన్స్‌మెంట్‌ను కూడా ఓ ఎంటర్‌టైనింగ్ వీడియోగా మార్చారు.

